ప్రధాన మంత్రి జన్‌మన్‌తో పీవిటిజి గ్రామాలు అభివృద్ధి

ఐటిడిఏ పీఓ వి.అభిషేక్

విశాలాంధ్ర - బ్యూరో పాడేరు : ప్రధాన మంత్రి జన జాతి అదివాసీ న్యాయ మహా అభియాన్ పథకంతో అదివాసీ (పీవిటి జి) గిరిజన గ్రామాలు సంపూర్ణ అభివృద్ధి చెందుతాయని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ తెలిపారు. పథకాలను అదివాసీలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మినుములూరు పంచాయతీ గుర్రగరువు అదివాసీ గ్రామంలో శనివారం నిర్వ హించిన ప్రధాన మంత్రి జన్ మన్ పథకం అవగాహన, లబ్దిదారుల నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్ మన్ పథకం లో ప్రతీ పెవిటిజి కుటుంబానికి పక్కా గృహాలు, ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, సికిల్ సెల్ ఎనిమియా పరీక్షలు, ఉజ్వల్ ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ప్రతీ ఇంటికి విద్యుత్ సదు పాయాలు, జీవనో పాదులు మెరుగు పరచడం జరుగుతుందన్నారు. ఈ నెల 30 వతేదీ నుండి జనవరి 16 వరకు పాడేరు ఐటిడి ఏ పరిధిలో 1597 ఏవిటిజి గ్రామాలలో సమగ్రమైన సర్వే చేసి నమోదు చేయడం నిర్వహించడం జరుగు తుంద న్నారు. పీవిటిజి గ్రామాలలో గిరిజ నుల అవసరాలు, గిరిజన గ్రామాలకు అవస రమైన మౌలిక సదుపాయాల కల్పనపై నమోదు చేయడం జరుగు తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందరికి నాణ్య మైన విద్య, పౌష్టికాహారం అందించడానికి ప్రతిష్టాత్మకంగా పథకాలను అమలు చేస్తున్నాయని అన్నారు. గ్యాస్ కనెక్షన్లు లేని పివిటి జిలకు ప్రధాన మంత్రి ఉజ్వలక పథకంలో ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు, ఉచిత వైద్య పొందడానికి ఆయు ష్మాన్ భారత్ కార్డులను అందిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత వైద్యం అందించడానికి ఆరోగ్యశ్రీ పథకంలో రూ.25 లక్షల వరకు వైద్య సేవలు అంది స్తుందన్నారు. జనవరి 15 వ తేదీన ప్రధాన మంత్రి పిఎం జన్‌మన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని అర్హత కలిగిన లబ్దిదారులు పథకాలు పొందడానికి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్.ప్రభాకర్, ఎం. వేంకటేశ్వరరావు, జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు

అమ్మవారికి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సారె

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నంలో కొలువు తీరిన శ్రీ కనకమాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు వైభవంగా కొనసా గుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శని వారం నాడు విశాఖట్నం పద్మశాలి సంఘం మరియు మహిళలు ఆధ్వర్యంలో సుమారు 20 (250 కేజీల)రకాల స్వీట్లు ,పళ్ళు కాయలతో సారెను మేళ తాళాలతో పురవీధుల్లో ఊరేగించి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆప్కో చైర్మన్ గెంజి చిరంజీవి,ముఖ్య అతిథిగా పాల్గొని పాలు గున్నారు. కనకమాలక్ష్మి ఆలయ ఈఓ పద్మశాలి సంఘం సభ్యులను ఆహ్వానించి ఆలయ లాంచనాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కోఆప్షన్ నెంబర్ ప్రభావతి,రమేష్, అఖిలభారత పద్మశాలి సంఘం జన సెక్రెటరీ సూర్య, శిరం రాము, పప్పు అప్పలరాజు సూర్య వానపల్లి సత్య కారణం వెంకటేశ్వర రావు, కొలపాక సన్యాసిరావు, వెంకటేశ్వర రావు పప్పు రాజారావు, కొప్పుల్ రామ్ కుమార్ ఉమ్మడి జిల్లాల పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడిల పట్ల నిర్లక్ష్య ధోరణి విడనాడాలి

అంగనవాడి యూనియన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి జె లలితమ్మ హెచ్చరిక

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : అంగన్వాడీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్ష 6 వేల మంది గత 19 రోజు లుగా రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యమైన ధరణితో వ్యవహరిస్తూ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా కడుపు పుట్టే చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. శనివారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె. లలిత పాల్గొని రిలే దీక్షలలో కూర్చున్న కార్మికులకు పూలమాలలు వేసి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభు త్వంతో అంగన్వాడీల సమస్య నేపథ్యంలో మూడు దఫాలుగా జరిగినటువంటి చర్చలు వివరాలను తెలియజేశారు అంగన్వాడి కార్మికులు పట్ల రాష్ట్ర ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. సమస్యలు పరిష్కరించకపోతే రానున్న కాలంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ఎఐటీయుసి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శ్యామలాదేవి, నాయకులు ఎం శ్రీదేవి, కే సత్య, భవాని, సిఐటియు నాయకులు టి.శాంతి, కె.దేవి, జీ.వెంకట లక్ష్మి, కే.అచ్చియ్యమ్మా, ఐఎఫ్‌టియు నాయకులు రామలక్ష్మి దీక్షలో పాల్గొన్నారు.

31 రాత్రి నిబంధనలను దాటితే చర్యలు : సీఐ రుద్ర శేఖర్

విశాలాంధ్ర - అరకులోయ : ప్రముఖ పర్యాటక ప్రదేశాలలో బహిరంగ ప్రదేశాల్లో కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఇంటి వద్దనే కుటు ంబంతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ సి హెచ్.రుద్ర శేఖర్ అన్నారు. 31వ తేదీ ఆదివారం సాయంత్రం నుంచి అనంతగిరి, బొర్రా అరకు లోయ ప్రధాన రహదారుల్లో అతిగా మద్యం సేవించి వాహనం నడపటం, మైనర్లు వాహనాలు నడపటం చేయకూడదని ఆయన ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కరమంగా బహిరంగ ప్రదేశాల్లో కేక్ లు కటింగ్ చేయటం వంటి పనులు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే డ్రంకన్ డ్రైవ్ కేసులు కూడా నమోదు చేస్తామని ఆయన ప్రకటించారు. ఈ విషయాన్ని పర్యాట కులు గమనించి సహకరించాలని ఆయన కోరారు. అలాగే అరకు సర్కిల్ పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

విశాలాంధ్ర - రాంబిల్లి : రాష్ట్ర వ్యాప్త ఆడుదాం ఆంధ్ర పోటీలలో భాగంగా మండలంలో గోకివాడ గ్రామంలో జరుగుతున్న క్రీడా పోటీలలో శనివారం నాడు షటిల్, కో-కో పోటీలను ఎంపీటీసీ అల్లవరపు నాగేశ్వరరావు,బాబ్జి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉన్నతంగా ఆలోచిస్తూ యువత క్రీడల్లో పాల్గొని ప్రతిభని చూపిస్తూ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలనే ఆకాంక్షతో ఆడుదాం-ఆంధ్ర కార్య క్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో గోకివాడ సచివాలయ కన్వీనర్ ద్వారపురెడ్డి గోవిందరావు, పంచాయతీ సెక్రెటరీ బి లీల, సివిల్ ఇంజనీర్ సుధాకర్,డిజిటల్ అసిస్టెంట్ రాజేష్, వెల్ఫర్ అసిస్టెంట్ రాజు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నీరుకొండ అప్పారావు, గోకివాడ, మూల కొత్తూరు, మూలజంప గ్రామాల పెద్దలు, క్రీడాకారులు వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

హామీలు అమలులో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర - కోటవురట్ల : వైసిపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఘోరంగా విఫలం చెందిందని మండల తెదేపా అధ్యక్షులు జానకి శ్రీనివాసరావు విమ ర్శించారు. శనివారం మండల కేంద్రంలో తెదేపా నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి ప్రజలను అనేక హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసగించిన తీరు బాధాకరమని అన్నారు. ఎమ్మెల్యే గొల్ల బాబురావు నియోజకవర్గం లో కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు, ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటు, కో ఆపరేటివ్ లో ఉన్న ప్రతి డైరీ ని తెరిపిస్తానని హామీ ఇచ్చినప్పటికీ వాటిని ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. విద్యుత్ చార్జీలు, బస్ చార్జీలు, వంట గ్యాస్, పెట్రోల్ నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి పేద ప్రజలపై మరింత భారం మోపిన జగన్మోహన్ రెడ్డికి ప్రజల గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తెదేపా జనసేన ప్రభుత్వం ఏర్పాటు ద్వారా ప్రజలకు మరింత సంక్షేమం అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సుంకర బాబ్జి, బండి రమణ, ఎడ్ల సత్తిబాబు, పొందూరు రమణ, పైడికొండ తదితరులు పాల్గొన్నారు.

అనాధ ఆశ్రమంలో పిల్లలకు అన్నదానం

విశాలాంధ్ర - ఆనందపురం : మండలం గొట్టిపల్లి గ్రామపంచాయతీకి చెందిన వైకాపా నాయకులు చిప్పాడ శ్రీను, సంతోష్ దంపతులు కుమార్తె రూపిణీ జన్మదినం సందర్భంగా దంపతులు తాళ్ల వలస చిన్నపిల్లల అనాధాశ్రమంలో సుమారు 25 మంది పిల్లలకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పాప పుట్టినరోజు సందర్భంగా పిల్లలతో కలిసి గడపడం, ఆశ్రమంలో పిల్లలకు అన్నదానం చేయడం చాలా ఆనందంగా ఉందని దంపతులు తెలిపారు.

ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి దుర్మరణం

విశాలాంధ్ర - పద్మనాభం : మండలంలోని పాండ్రంగి గ్రామంలో ట్రాక్టర్ బోల్తాపడి ఒక వ్యక్తి దుర్మరణం చెందిన ఘటనపై శనివారం కేసు నమోదు చేసి నట్లు పద్మనాభం పోలీసులు తెలిపారు. పోలీసులు కథనం ప్రకారం వివరాలు యిలా ఉన్నాయి. పాండ్రంగి గ్రామంలో పల్లి సూరిబాబుకు ఇటుక బట్టీ ఉంది. ఈ ఇటుకు బట్టీ కోసం వూక లోడుతో లారీ వచ్చి మట్టిలో ఇటుకబట్టీ వద్ద కూరుకుపోయింది. దీంతో సూరిబాబు తన ట్రాక్టర్ తో కూరుకుపోయిన లారీని బయటకు తీయడానికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడటంతో దాని కింద పడిన సూరిబాబు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుని భార్య రామలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పద్మనాభం ఎస్సై జామి సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతి చెందిన పల్లి సూరిబాబుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. విషయం తెలిసిన గ్రామస్తులు బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

పెంటకోటలో ఆడుదాం ఆంధ్ర

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని పెంటకోట గ్రామంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బ్యాట్మెంటన్ పోటీలను జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, వైసీపీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు ప్రారంభించారు. క్రీడాకారులతో కొద్దిసేపు బ్యాడ్మింటన్ ఆట ఆడారు. ఈ కార్యక్రమంలో చేపల తాతాజీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

19వ రోజుకు చేరిన అంగనవాడిల సమ్మె

విశాలాంధ్ర - పాయకరావుపేట : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన వాడి వర్కర్స్, హెల్పర్స్ చేస్తున్న సమ్మె శనివారానికి 19వ రోజుకు చేరుకుంది. మండలంలోని నామవరం గ్రామంలో అంగనవాడి వర్కర్స్, హెల్పర్స్ చేస్తున్న సమ్మెకు తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు మద్దతు పలికారు. చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కురందాసు శివ, దువ్వ శ్రీనివాస్, ఈగల సూర్యనారాయణ , కోరిని శివ తదితరులు పాల్గొన్నారు

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

విశాలాంధ్ర - చింతూరు : నూతన సంవత్సర వేడుకలు పోలీస్ ఆంక్షలు మితిమీర కుండా నియమ నిబంధనలతో సెలబ్రేషన్ చేసు కోవాలని చింతూరు ఎస్ఐ డి. శ్రీనివాస్ చిత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు సూచనలు చేశారు. బహిరంగంగా రహదారి ప్రధాన కూడలి నందు ఇతరులకు ఇబ్బంది కరంగా రోడ్లమీద కేకులు కటింగ్ చేయరాదని మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడుపుట నిషేధం త్రిబుల్ రైడింగ్ బైక్ రేసింగ్ లాంటివి ఎట్టి పరిస్థితుల్లో చేయరాదన్నారు. అలాగే విపరీతమైన శబ్దాలు చేసే డీజే సౌండ్ బాక్సులు పెట్టి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలను ఇబ్బంది పెట్టేలా డీజే బాక్సులు ఉపయోగించడం నిషేదమని తెలిపారు. .సెలబ్రేషన్ ముగిసిన వెంటనే రోడ్లపై ఎవరు ఉండరాదన్నారు. సాధ్యమైనంత వరకు అందరూ నూతన సంవత్సర సెలబ్రేషన్స్ ఇంటి వద్దనే జరుపుకోవాలని సూచించారు. ఆంక్షలు మితిమీరి ప్రవర్తించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడునని చింతూరు ఎస్ఐ డి.శ్రీనివాస్ తెలిపారు..

గాజువాక జోన్6 లో జోరుగా సాగుతున్న ఆస్తిపన్ను వసూళ్లు

విశాలాంధ్ర - గాజువాక : జీవీఎంసీ పరిధిలో గల జోన్ 6 గాజువాక లో జీవీఎంసీ రెవెన్యూ విభాగం అధికారులు ఆస్తిపన్ను వసూళ్లు జోరుగా సాగుతున్నాయి. ఆస్తి పన్ను వసూళ్ల రెవిన్యూ విభాగం అధికారులు శనివారం 50, 58, 61, 65 వార్డు ల్లో పెండింగ్ ల ఉన్న ఊరుకూటి వరలక్ష్మి, ఓ మోహన్ రావు వద్ద రికార్డు స్థాయిలో రూ.79, 80, 000 వసూలు చేసిన చెక్కులను జోనల్ కమిషనర్ పి సింహాచలం కు అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రామనారాయణ, ఆర్వో లు ఎం శ్రీకాంత్, కే శివ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రెడ్డి మోహన్ , సుభాన్ సయ్యద్ లు పాల్గొన్నారు..

అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షులు రొంగలి సత్య, ప్రధాన కార్యదర్శిగా నవర మణి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ఆంధ్ర ప్రదేశ్ అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియూసి) అనుబంధ సంఘం అనకాపల్లి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక శు క్రవారం స్థానిక క్రిష్ణా పేలస్ లో జరిగింది.సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జె లలిత, సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ తదితరులు సమక్షంలో ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షులుగా రొంగలసత్య, ప్రధాన కార్యదర్శిగా నవర మణి సహయ కార్యదర్శిగా కే.కృష్ణవేణి, ఉపాధ్యక్షురాలుగా గడమాల ఆశాజ్యోతి, సహయ కార్యదర్శిగా పుల్లగోరు వరలక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా శోభారాణి, గౌరవ అధ్యక్షులు రాజాన దొరబాబులను సర్వ సభ్య సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇదే విషయాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జె లలిత ఆమోదించినట్లు తెలియజేశారు.

నిబంధనలను పాటించాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం అల్లూరి సీతారామరాజు జిల్లా : పాడేరు కలెక్టర్ ఆదేశాల మేరకు చింతూరు రెవిన్యూ డివిజన్ నందు పిడిఎస్ బియ్యము పంపిణీ ఎండియు ఆపరేటర్ల ద్వారా ప్రతి వార్డు వారికి వేగముగా పారదర్శకముగా ఇంటింటికి చేర వేయబడుటకు ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు కావూరి చైతన్య మండలం నందు రాజుపేట, వడ్డే గూడెం, చిన్నమటపల్లి ,ఎండియు ఆపరేటర్లకు గ్రామ రెవెన్యూ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు .రాజుపేట కాలనీ, ధర్మ తాళ్ల గూడెం ,గుండు గుడెం కూనవరం మండల ఆపరేటర్లకు గ్రామ రెవెన్యూ అధికారులకు క్షేత్రస్థాయిలో వాలంటీర్ వారీగా పంపిణీ కార్యక్రమం లోకేషన్ అప్లోడ్ చేయు విధానము ఆన్లైన్ ఆఫ్ లైన్ షాప్ లకు వాలంటీర్లు లోకేషన్ వ్యాప్ పనిచేసే విధంగా వివరించార క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి సదరు వాలంటీర్లు జనవరి 1 నుండి పిడిఎస్ పంపిణీ కార్యక్రమం తప్పనిసరిగా సంబంధిత సచివాలయ వాలంటీర్ల ద్వారా జరగవలసిన అందరూ విధిగా సదరు ఆదేశాలను విధిగా పాటించవలెనని ఆదేశాలు జారీ చేశారు .ఈ కార్యక్రమంలో సంబంధిత మండల తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల నిర్వహణ అందరి బాధ్యత : జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖ నగరంలో ప్రజలు ఆరోగ్యకరంగా జీవించడానికి పారిశుద్ధ్య నిర్వహణ ప్రధాన కారణమని, పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో పాల్గొన్నందున పారిశుద్ధ్య నిర్వహణ పనుల అంతరాయానికి నగర ప్రజలందరూ తమ వంతు బాధ్యతతో సహకరించాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ శనివారం ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులు గత కొన్ని రోజులుగా సమ్మెలో పాల్గొన్నందున విశాఖ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ పనులకు అంతరాయం కలుగుతుందని, ఈ సమస్యకు రాష్ట్రస్థాయిలో పరిష్కార మార్గాలు జరుగుతు న్నాయని, సమ్మె కాలంలో ప్రత్యా మ్నాయంగా జీవీఎంసీ అన్ని జోన్ల నందు ప్రైవేటు వాహనాలు, కార్మికుల ద్వారా తాత్కాలిక పద్ధతిన పారిశుద్ధ్య నిర్వహణ పనులను చేపట్టి, నగర మేయర్ తో సహా జీవీఎంసీ యంత్రాంగం మంతా పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్నరని కమిషనర్ తెలిపారు. జీవీఎంసీ పారిశుద్ధ్య పనుల నిర్వహణకై శాశ్వత పారిశుద్ధ్య కార్మికుల ద్వారా సమ్మె

కాలానికి తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ప్రైవేట్ వాహనాలు, కార్మికుల ద్వారా చేపట్టిన విధులను అడ్డుకుంటూ సమ్మెలో పాల్గొన్న పారిశుద్ధ్య కార్మికులు విధులకు ఆటంకం కలిగిస్తు న్నారన్నారు. ప్రస్తుతం ప్రైవేటు పద్ధతిన విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల విధులకు ఆటంకం కలిగించవద్దని, సమ్మె చేస్తున్న కార్మికులను అడ్డుకుంటూ, వెంటనే సమ్మెకు స్వస్తి చెప్పి విధుల్లో పాల్గొనేలా, నివాసిత సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ - ప్రైవేటు సంస్థలు, వార్డు సభ్యులు, మరీ ముఖ్యంగా నగర ప్రజలు నగరం అపరిశుభ్రతకు గురవుతుందని, తద్వారా వ్యాధులు ప్రబలి ప్రజల ఆరోగ్యానికి భంగం వాటిల్లుతుందని, వారికి వారిస్తూ అవగాహన పరచాలని కమిషనర్ పేర్కొన్నారు. విశాఖ నగరం పరిశుభ్ర నగరంగా జాతీయస్థాయిలో ప్రతి సంవత్సరం ముందడుగు వేస్తూ దేశంలోనే గుర్తింపు పొందుతుందన్నందున, మరింత పరిశుభ్రంగా మన నగరాన్ని తీర్చిదిద్దు కోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. అందుకు ప్రతి ఒక్కరు ఈ పారిశుద్ధ్య పనుల అంత రాయానికి సహకరిస్తూ.., ప్రతి ఇంట్లో, వాణిజ్య సముదాయాల్లో ఉత్పత్తి అయ్యే వ్యర్ధాలను బహిరంగ ప్రదేశాలలో, వీధులలో, గెడ్డలలో, కాలు వలలో, రోడ్లపై, ఫుట్పాత్ లపై పడ వేయకుండా మీకు సమీపంలో ఉన్న డస్ట్ బిన్ లో మాత్రమే వేయాలని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విశాఖ నగరం పరిశుభ్రతే ప్రాధాన్యంగా నిత్యం విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికులు నగరం అపరిశుభ్రతకు గురికాకుండా, ప్రజల ఆరోగ్యానికి భంగం వాటిల్లకుండా నగర పౌరులుగా బాధ్యత వహిస్తూ సమ్మెను విరమించి చిత్తశుద్ధితో వెంటనే విధుల్లో పాల్గొనాలని పారిశుద్ధ్య కార్మికులను కమిషనర్ కోరారు.

ఏపీ మత్స్యకార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - విశాఖ : ఆంధ్రప్రదేశ్ మత్స్య కార్మిక సంఘం (ఏఐటీయూసీ) విశాఖ జిల్లా నూతన కమిటీ శనివారం ఎన్నికైంది. జిల్లా గౌరవ అధ్యక్షులుగా పల్లెటి పొలయ్య, ప్రధాన కార్యదర్శిగా వాసుపల్లి నల్లయ్య, అధ్యక్షుడిగా కరక పోతయ్య, కోశాధికారిగా గరికిన లక్ష్మణరావులతో పాటు మరో 25 మందితో నూతన కమిటీ ఏర్పాటైంది. ఈ సందర్భంగా పలు తీర్మానాలను చేశారు. బజారులో వ్యాపారం చేసే మత్స్యకారులకు ప్రభుత్వ సబ్సిడీతో కూడిన రుణాలు ఇవ్వాలని, జిల్లాలో ప్రతి ప్రాంతంలో మత్స్యకార మార్కెట్లను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, మత్స్యకారులకు వేట విరామ సమయంలో ఇస్తున్న జీవన భృతి పెంచాలని, అందరికి గృహ సదుపాయం కల్పించాలని తీర్మానాలు చేసారు.

సమస్యలు తీర్చిన మంత్రికి గ్రామస్తులు అభినందనలు

విశాలాంధ్ర - కే కోటపాడు : గ్రామంలో దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు పూర్తి చేయడంతో లంకవానిపాలెం గ్రామస్తులు అభినందనలు తెలియ జేశారు. శనివారం మంత్రి క్యాంప్ కార్యాలయానికి లంకవానిపాలెం గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గ్రామ సర్పంచ్ వేచలపు దొరబాబు మాట్లాడుతూ గ్రామంలో 20 లక్షలతో వాటర్ ప్లాంట్ నిర్మాణం. 20 లక్షలతో ఇంటింటి కుళాయిలు ఏర్పాటు , కోటి 67 లక్షలతో ఆసుపత్రి భవనాలు , 20 లక్షలతో సిసి రోడ్లు, ఐదు లక్షలతో కాలువల నిర్మాణం , పాఠశాల భవనాల నిర్మాణం తదితర అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయించారని మంత్రుని కొనియాడారు. ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి పనులు పూర్తిచేసిన మంత్రికి గ్రామస్తులు అండగా నిలబడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఈర్లే అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

భీమిలి కేజిబివిని సందర్శించిన స్టేట్ సెక్రటరీ

విశాలాంధ్ర - భీమిలి : శతశాతం ఉత్తీర్ణత సాధించడమే ధ్యేయంగా రూపొందించిన పంచతంత్ర స్టడీ కార్యక్రమంపై కేజిబివి స్టేట్ సెక్రటరీ మధుసూధన రావు భీమిలి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం సందర్శించి విద్యార్థులకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చారని పాఠశాల ప్రిన్సిపాల్ గంగా కుమారి తెలియజేసారు. కేజిబివి స్టేట్ సెక్రటరీ మధుసూధన రావు, ఆర్జెడి జ్యోతి, డిఈఓ చంద్రకళ, అడిషనల్ ప్రోజెక్ట్ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, జిసిడిఓ ఖలీషా బేగంలు భీమిలి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థుల నైపుణ్యం, పదవతరగతి, ఇంటర్మీ డియట్ విద్యార్థులు ఫైనల్ పరీక్షలకు ఎలా ప్రిపేర్ కావాలనే ఉద్దేశ్యంతో రూపొందించిన పంచతంత్ర కార్యక్రమం రివ్యూ ఎలా జరుగుతుందని పరిశీలించారని ప్రిన్సిపాల్ తెలియజేసారు. వారాంతపు, నెలవారి సిలబస్ ఎలా అవుతుంది, విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం కోసం ఎలా ప్రిపేర్ అవుతున్నారు వంటి విషయాలపై పిల్లలతో మాట్లాడి తగిన సలహాలు సూచనలు ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

యువకులు ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు సాగాలి

విశాలాంధ్ర - మల్కాపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించు కొని పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న యువకుల కోరిక మేరకు నిర్వహిస్తున్న విశాఖ వెస్ట్ క్రికెట్ లీగ్‌లో భాగంగా శనివారం హిందుస్తాన్ షిప్ యార్డ్ గ్రౌండ్లో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ కు పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఆదారి ఆటలు కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు సాగాలన్నారు. యువత అభివృద్ధి కోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో యువతకు కూడా అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 61 వార్డ్ కార్పొరేటర్ కొణతాల సుధా, స్టాండింగ్ కమిటీ సభ్యులు 62 వార్డు కార్పొరేటర్ బల్లా లక్ష్మణరావు, జెసిఎస్ కన్వీనర్ బోగవెల్లి నాగభూషణం, 40 వార్డ్ కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు మరియు వార్డ్ అధ్యక్షులు వరపాల మహేష్ మరియు యూత్ ప్రెసిడెంట్ గుండపు అశోక్ కుమార్, 63 వార్డు ఇంచార్జ్ పిలక రామ్మోహన్ రెడ్డి, 63 వార్డ్ అధ్యక్షులు సోమదలు సురేష్, యూత్ ప్రెసిడెంట్ అనిదీప్, బి.ఏ.రెడ్డి, సచివాలయం కన్వీనర్లు, స్థానిక నాయకులు, ఆర్గనైజేషన్ సిబ్బంది, క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

మున్సిపల్ కార్మికులకు టిఎన్‌టియుసి సంఘీభావం

విశాలాంధ్ర - పీఎం పాలెం : సమ్మె లో ఉన్న పారి శుద్య కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం చేసి వారికి న్యాయం చేయాలని టీ ఎన్ టీ యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ కోరారు. శనివారం జీవిఎంసి 7వ వార్డు ద్రోనం రాజు కళ్యాణ మండపం వద్ద మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్న దీక్ష శిబిరం ను సందర్శించి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ఎవరూ చేయలేని పనులు చేస్తూ, నిత్యం అనారోగ్యానికి గురవుతూ ఉంటారన్నారు. వారికి ప్రభుత్వం ఇస్తున్న వేతనాలు చాలక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, జగన్మోహన్ రెడ్డి వారికి ఇచ్చిన హామీ మేరకు కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. కార్మికులు న్యాయమైన పోరాటానికి తమ వంతు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో పోరాటానికి ఏ అవసరం వచ్చిన మా వంతు సహాయం చేస్తామని తెలియజేశారు. సంఘీభావం తెలియజేసిన వారిలో టిఎన్‌టియుసి నాయకులు బి.దాసు, పి హేమంత్ పాల్గొన్నారు. కార్యక్రమంలో వంటా వార్పు నిర్వహించారు. చర్చి తరలించడానికి ప్రయ త్నించిన కోటి కార్మికులను అధికారులను కార్మికులు పడుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు జోన్ కార్యదర్శి ఈ రాజ్ కుమార్, నాయకులు ఎస్ రామప్పుడు, క్లాప్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు కె సన్నీ, ఎస్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రి నాథుని దర్శించుకున్న అవంతి

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారిని మాజీ మంత్రి , భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు దర్శించుకున్నారు.వీరికి డిప్యూటీ కమిషనర్ సుజాత , ఆలయ సహాయ కార్య నిర్వహణాధికారి సూర్య భ్రమరాంబ, స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు వేద పండితులతో వేద మంత్రాల నడుమ బేడ ప్రదక్షణ చేయి ంచారు. పిదప వీరు కప్పస్తంభం ఆలింగనం చేసుకుని, స్వామివారికి తమ తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనం స్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి ప్రసాదాలను డిసి అందజేసారు. ఆయన వెంట స్థానిక వైకాపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు. పిదప కొండక్రింద పాత గోశాల లేఔట్ లో పలు పనులకు శంఖుస్థాపన చేశారు.

విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే అదీప్‌రాజ్



విశాలాంధ్ర - పరవాడ : విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. పరవాడ బాయ్స్ హైస్కూల్లో శని వారం బైజూస్ ట్యాబ్‌లు, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. ఎమ్మెల్యే అదీప్ రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు సీఎం సగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. దీనిలో భాగంగానే విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టారన్నారు. విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే పేదలు ఎవరూ వైద్యం నిమిత్తం అప్పులపాలు కారాదనే ఉద్దేశంతో వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.25 లక్షల వరకు పెంచుతూ సువర్ణ అధ్యాయానికి సీఎం నాందిపలికారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు ట్యాబ్‌లు, లబ్ధిదారులకు ఆరోగ్య శ్రీ కార్డులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు కోనరామారావు, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నెరవేరుతున్న ఆంజనేయులు నగర్ వాసుల చిరకాల కోరిక

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 97వ వార్డు ఆంజనేయులు నగర్ నివాసితుల చిరకాల కోరిక ఎట్టకేలకు నెరవేరు తోంది. గతంలో ఏ ప్రభుత్వమూ చేయలేని రోడ్డు ని ర్మాణం పనులను వైయస్ఆర్సీపీ ప్రభుత్వం చేపట్టింది. ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ గట్టిగా కృషిచేసి జీవీఎంసీ నుండి 19 లక్షల నిధులను మంజూరు చేయించి, ఇటీవలే శంకుస్థాపన చేసారు. శనివారం ఉదయం ఆ రోడ్డు నిర్మాణ పనులను జీవీఎంసీ 97వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మెంట్ మహేష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. చిరకాల కోరిక నెరవేర్చినందుకు ఆంజనేయులు నగర్ నివాసితులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు నగర్ కాలనీ సభ్యులు సన్నీ, వర్మ, స్వామి నాయుడు, మహేష్ బాబు, జగన్, కాంతారావు, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

నండూరి స్ఫూర్తితో ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

ప్రముఖ ఆర్థికవేత్త ప్రభాత్‌పట్నాయిక్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : గొప్ప విప్లవకారుడు, కార్మికపక్షపాతి, ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన నండూరి ప్రసాదరావు స్ఫూర్తితో ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్ళాలని ప్రముఖ ఆర్థికవేత్త ప్రభాత్ పట్నాయిక్ పిలుపునిచ్చారు. సిఐటియు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ప్రథమ ప్రధాన కార్యదర్శి నండూరి ప్రసదరావు 23వ వర్థంతి సందర్భంగా డాబాగార్డెన్స్‌లో ఉన్న అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ప్రపంచీకరణ నిరుద్యోగం పరిష్కారమార్గాలు అనే అంశంపై జాతీయ సెమినార్ జరిగింది. ఈ సెమినార్ ప్రారంభానికి ముందు ఎన్.పి.ఆర్ చిత్రపటానికి ప్రభాత్ పట్నాయిక్, సిహెచ్ నరసింగరావు, ఎంవిఎస్.శర్మ తదితరులు పూలమాల వేసి నివాలర్పించారు. ఈ సెమినార్‌కు ప్రభాత్ పట్నాయిక్ ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నయా ఉదారవాద విధానాలు అమలు చేయడంతో ఫాసిస్టు ప్రభుత్వాలు ఏర్పడ్డాయన్నారు. ప్రపంచీకరణ విధానంలో భాగంగా దేశంలో ప్రభుత్వరంగ సంస్థలను పూర్తిగా కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ చేపట్టడం, నష్టాల పేరుతో మూసివేయడం జరిగిందన్నారు. దేశంలో రైతాంగానికి వ్యతిరేకంగా కార్పొరేట్ వ్యవసాయ కోసం నల్లచట్టాలను సైతం తీసుకువచ్చిన విషయాన్ని ఆయన గుర్తుచేసారు. నేడు జిడిపి రేటు తగ్గించుకుంటున్న పరిస్థితి ఏర్పడ ిరదన్నారు. ప్రపంచీకరణ విధానాల కారణంగా ప్రపంచదేశాల్లోనే విద్య,వైద్యం ఖరీదుగా మారిందన్నారు. ప్రజల ఆదాయాలు తగ్గడం, కార్పొరేటీకరణ నేపథ్యంలో ఉన్న ఉద్యోగాలు పోయి, యువతకు ఉద్యోగాలు కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి. ప్రజలపైన పన్నులు మీద పన్నులు విధిస్తున్నారు. ధరలు భారీగా పెంచి ప్రజలపైన మోపుతున్నారన్నారు. ఉపాధి లేక దేశం నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతుంటే సంపన్నుల సంపదమాత్రం పైకి ఎగబాకుతుందన్నారు. ప్రజలపై భారాలు పడకుండా ఉండాలన్నా, పన్నులు లేకుండా చేయాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగాలు తగ్గించాలన్నా దేశ జనాభాలో ఒక్కశాతంగా ఉన్న సంపన్నుల సంపదపైన, వారసత్వ సంపదపైన రెండుశాతం పన్ను విధించినట్లు అయితే పరిష్కారం అవుతుందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలు దేశ ఆర్థికవ్యవస్థకు పట్టుగొమ్మలు. వాటి ద్వారానే నిరుద్యోగం లేకుండా రూపమాపవచ్చన్నారు. అందుకు కార్మికవర్గం పోరాటాలు ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు మాట్లాడుతూ నండూరి ప్రసాదరావు విశాఖ కార్మికపోరాటాలకు కీలకపాత్ర పోషించారన్నారు. షిప్‌యార్డులో ఐఎన్‌టియుసి చేసిన మూడు సున్నాల వేతన ఒప్పందాన్ని రద్దుచేయించి మెరుగైన వేతన ఒప్పందం చేయించిన ఘనత నండూరి ప్రసాదరావుదన్నారు. రాష్ట్రంలో అనేక కార్మిక సంఘాలు పెట్టించి కార్మికులసమస్యలు పరిష్కారం కోసం కృషి చేసారన్నారు. అంతకముందు రైతుసంఘం ఆలిండియా నాయకులుగా బాధ్యతలు చేపట్టారని గుర్తుచేసారు. నేడు స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ ఉద్యమం, మున్సిపల్, అంగన్‌వాడీ, సమగ్రశిక్ష వంటి సమ్మెలు విజయవంతం అయ్యేవిధంగా పోరాటం చేయడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ సెమినార్‌లో ఉత్తరాంధ్ర పట్టభద్రుల పూర్వ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్.శర్మ, ఎయు పూర్వ ప్రొఫెసర్ కె.నళిని, సెంట్రల్, రాష్ట్ర పబ్లిక్‌సెక్టార్ కో ఆర్డినేషన్ కన్వీనర్లు రెడ్డి వెంకటరావు, కె.ఎం.శ్రీనివాస్, స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి, సిఐటియు కార్యదర్శి బి.జగన్, పి.మణి, అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షులు తులసి, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు వి.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

19వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర - గంగవరం : డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు చేపట్టిన సమ్మె నేటితో 19వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మండల కేంద్రమైన గంగవరం లోని సచివాలయంలో అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, అంగన్వాడి లో చదువుతున్న పిల్లల తల్లులు, బాలింతలు, గర్భిణీలు అంగన్వాడీల సమస్యలను డిమాండ్లను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియ మండల కార్యదర్శి కొల్లాపూర్ రాణి మాట్లాడుతూ 19 రోజులుగా సమ్మె చేస్తూ వివిధ రూపాలలో నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వంలో ఎటువంటి చర్యం లేకపోవడం విచారకర్మని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్ల సంఘం మండల అధ్యక్షురాలు నాగదేవి, సెక్టార్ నాయకులు శిరీష, సోమాలమ్మ, వెంకాయమ్మ తదితరులు నాయకత్వం వహించారు.

నేర్పే విద్యాబుద్ధులు వారి భవిష్యత్తుకు బాటలు వేయాలి

విశాలాంధ్ర - భీమిలి : చిన్నారులకు నేర్పే విద్యాబుద్ధులు వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని డైట్ ప్రిన్సిపాల్ ఎల్ సుధాకర్ అన్నారు జీవీఎంసీ బాల్యం పాఠశాలల ఉపాధ్యాయులకు డైట్ లో జరిగిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు అంగన్వాడీల వలె పూర్వ ప్రాథమిక తరగతులను జీ విఎంసీ పరిధిలో బాల్యం పాఠశాలల పేరున బోధిస్తున్న ఉపాధ్యాయులందరూ పసిపిల్లల మనస్తత్వాన్ని తెలుసుకుంటూ వారి శారీరక మానసిక భావోద్వేగా ఎదుగుదలకు తగిన విధంగా బోధన చేస్తూ పిల్లలను ఆకర్షించాలని రెండు రోజుల్లో నేర్చుకున్న అంశాలు ఆటపాటలతో విద్యార్థులకు నేర్పించాలని అన్నారు. గురువారం, శుక్రవారం రెండు రోజులపాటు డైట్లో జరిగిన శిక్షణను అధ్యాపకులు సోమయాజులు, హరిణి, మహాలక్ష్మి లతోపాటు వ్రతం స్వచ్ఛంద సంస్థకు చెందిన లలిత హర్షిని లు రిసోర్స్ పర్సన్ లుగా వ్యవహరించి కృత్యాధార పద్ధతులలో బోధన చేశారు కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ఏ.గౌరీ శంకర్రావు సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - చీడికాడ : తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 19 రోజులుగా అంగన్వాడి కార్యకర్తలు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు మండల కేంద్రం లోని వారు భారీ ర్యాలీ నిర్వహించారు ఈసందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆర్ శంకర్రావు డివిజన్ కార్యదర్శి రొంగలి దేవుడునాయుడు మాట్లాడుతూ పెరుగుతున్న దారులకు అనుగుణంగా జీతాలు పెంచాలన్నారు తెలంగాణ ప్రభుత్వం కన్నా వెయ్యి రపాయలు పెంచుతామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు అంగన్వాడీల న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ నాయకులు ఎం జానకి రామలక్ష్మి రాజులమ్మ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

పాలకులకు, అధికారులకు పట్టని బలపం కోరుకొండ ప్రధాన రహదారి

ఎంపీటీసీ సభ్యురాలు పార్వతి

విశాలాంధ్ర - చింతపల్లి : అధ్వాన్నంగా తయారైన బలపం కోరుకొండ రహదారి పాలకులు, అధికారులకు కనిపించక పోవడం దురదృష్టకరమని కుడుము సారి ఎంపీటీసీ సభ్యురాలు గెమ్మెల పార్వతి అన్నారు. శనివారం చింతపల్లి వచ్చిన ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్ల పూర్తి అయినప్పటికీ పాలకుల, అధికారుల నిర్లక్ష్యం కారణంగా తమ ప్రాంతం నేటికీ కనీస మౌలిక సదుపాయాలకు నోచుకోక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటటున్నారు అన్నారు. లోతుగెడ్డ వంతెన నుండి రామారావు పాలెం, రాళ్ళగెడ్డ, నిమ్మపాడు మీదుగా బలపం పంచాయతీ కోరుకొండ వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయమై వాహన చోదకులకు, ప్రయాణీకులకు ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తుందన్నారు. కుడుముసారి, తమ్ముంగుల, బలపం పంచాయతీల లోని సుమారు 70 గిరి గ్రామాలతో పాటు, బలపం పంచాయతీని ఆనుకుని ఉన్న ఒడిస్సా సరిహద్దులోని అనేక గ్రామాల ప్రజలకు ప్రధాన మార్గమైన ఈ రహదారిని విస్మరించడం పాలకులకు, అధికారులకు తగదన్నారు. గతంలో పోలీసుల పుణ్యమా అని తారు రోడ్డు నిర్మాణం పూర్తి అయిందనీ, వైకాపా ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి పేరిట సెల్ టవర్ల నిర్మాణం పేరు చెప్పి కేబుల్ కనెక్షన్ అంటూ గుంతలు తవ్వి అంతంత మాత్రంగా ఉన్న ప్రధాన రహదారిని అధ్వాన్నంగా తయారు చేశారన్నారు. ప్రస్తుత పాలకులు, అధికారులు పలుమార్లు ఇదే మార్గాన గడప గడపకు మన ప్రభుత్వం అంటూ తిరిగి ప్రభుత్వం ద్వారా అది చేశాం, ఇది చేశామని చెప్పుకోవడం మినహా ప్రజలకు కనీస అవసరమైన ఈ ప్రధాన రహదారి దుస్థితి పై అటు పాలకులు గానీ, ఇటు అధికారులు గానీ కనీసం దృష్టి సారించిన పాపాన పోలేదని ఆమె విమర్శించారు. ఎన్నో సర్వ సభ్య సమావేశాలలో రహదారి సమస్య లేవనెత్తినా సమస్య పరిష్కారానికి ఏ ఒక్కరూ స్పందించక పోవడం ఈ ప్రభుత్వ నియంతృత్వ విధానానికి నిదర్శనమని, ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి లోతు గెడ్డ వంతెన నుంచి బలపం కోరుకొండ వరకు గల ప్రధాన రహదారిని తారు రోడ్డు గా పునర్నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత ప్రజల రహదారి, రవాణా కష్టాలు తీర్చాలని, లేని పక్షంలో రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని ఆమె జోస్యం చెప్పారు.

అంగన్వా డీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - హుకుంపేట : అంగన్వా డీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం హుకుంపేట సచివాలయం సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అంగన్వాడీ యూనియన్ నాయ కురాలు టీ.కృష్ణ వేణి,అప్పల కొండమ్మలు మాట్లాడుతూ అంగన్వాడీలు నామమాత్రం జీతాలతో జీవిస్తున్నామని,మాకు ఇచ్చేది గౌరవ వేతనం ఐనప్పటికీ గుజరాత్ హైకోర్టు మాకు ఇచ్చేది వేతనమని తీర్పులో చెప్పింది అన్నారు. కావున మా అంగన్వాడీ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ప్రభుత్వ పేస్కెల్ లోని వేతనాలు చెల్లించాలని వారు కోరారు. ప్రభు త్వ%శీ% ఇస్తున్న రాయితులకు అర్హత ఉందని కోర్టు పేర్కొన నేపథ్యం లో వాటిని అమలు చేయాలనీ వారు కోరారు. మినీ అంగన్వాడీ లను మెయిన్ అంగన్వాడీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. మాకు కనీస జీతం ఇవ్వమంటే ఇవ్వకుండా, మేము చేస్తున్న సమ్మెను విఫలం చేయడానికి, దొడ్డిదారిన ఇతర ఉద్యోగుల చేత పనులు చేయించ డం వైసీపీ ప్రభుత్వానికి తగదని వారి అన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి తమార్చ అప్పలకొండ పడాల్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి, వలసనైని లక్ష్మణ్ రావు, అంగ న్వాడీలు భాగ్య,పద్మ,పూర్ణిమా, లక్ష్మీ,ఈశ్వరమ్మ, వసంత, పుష్ప, కృష్ణ కుమారి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

జన్ మన్ పథకంతో పివిటిజిలు గృహాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - హుకుంపేట : ప్రధానమంత్రి జన్మన్ పతాకంతో అదిమ జాతి (పిడిటిజి) కుటుంబా లు గృహాలను సద్వినియోగం చేసు కోవాలని స్థానిక తాసిల్దార్ రాజ్యల క్ష్మి, ఎంపీడీవో వెంకట్రావు, గృహ నిర్మాణ శాఖ ఏఈ మండల గౌరీ శంకర్రావులు పేర్కొన్నా రు.పీవీటీజీ కుటు ంబాల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి జన్ మన్ పథకం పీవీటీజీ కుటుంబాలకు కొత్త ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించబడు తుందని వారు పేర్కొన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏమ్మార్వో, ఎంపీ డీవో మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్మన్ పథకం కింద, ప్రతి లబ్ధిదారుడికి ఇం టి నిర్మాణానికి రూ.2.3 లక్షలు మం జూరుచేయబ డతాయని చెప్పారు. గృహ నిర్మాణ శాఖ సిబ్బంది సమ న్వయంతో సచివాలయం ఇంజనీ రింగ్ అసిస్టెంట్లు ప్రతి పీవీటీజీ నివా సాన్ని సందర్శించి లబ్ధిదారులను గుర్తిం చడానికి ఒక సర్వే నిర్వహిస్తు న్నట్లు వారు తెలిపారు. సర్వే సమయంలో పీవీటీజీ కుటుం బాలు తప్ప నిసరిగా ఇళ్లలో ఉండి అధికారులకు సహకరించాలని వారు కోరారు. 2024 జనవరి 4వ తేదీ నాటికి సర్వే పూర్తి చేయవలసి ఉంటుందని, జన వరి 10వ తేదీన గృహాలు మంజూరు చేసి 15వ తేదీన ప్రధానమంత్రి చేతుల మీదుగా గృహాలను శంకుస్థా పనలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి జన్ మన్ పతాకం పిటిజిల గృహాల సమాచారము తెలుసుకునేందుకు గ్రామ పంచాయతీ, ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శిం చి సమాచారాన్ని తెలుసుకోవచ్చని చెప్పారు. జన్ మన్ కార్యక్రమం అదిమ జాతి (పీవీటీజీ) కుటుంబాల జీవితా లను మార్చేలా ఉందని ఈ పథకం ద్వారా సురక్షితమైన, సౌకర్య వంతమైన ఇళ్లలో నివసించ గలరని, జీవన ప్రమాణా లను మెరుగు మెరుగుప రచుకోవచ్చని తెలిపారు. ఈ అవ కాశాన్ని పివిటిజి లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గ్రామ సచివాలయాల ముట్టడికి పిలుపునిచ్చిన అంగన్వాడీ యూనియన్

విశాలాంధ్ర - ఎటపాక : అంగన్వాడీలు రాష్ట్ర వ్యాప్తంగా 19 రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించకపోగా అంగన్వాడీ సెంటర్లను గ్రామ సచివాలయ సిబ్బందితో పిల్లలకు పోషకాహారం అందించాలని నిర్ణయం తీసుకుంది దీనికి నిరసనగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు యూనియన్ గ్రామ సచివాలయాల ముట్టడికి పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా ఎటపాక సచివాలయాన్ని అంగన్వాడీలు ముట్టడించి గ్రామ సచివాలయ సిబ్బందికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఎటపాక ప్రాజెక్ట్ నాయకులు,అంగన్వాడీ కార్యకర్తలు , ఆయాలు పాల్గొన్నారు

ఆర్థిక సంవత్సరం 2023లో ఆదాయంలో 182 శాతం వృద్ధిని నమోదు చేసిన భారత్ పే

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఫిన్‌టెక్‌లో భారతదేశపు అగ్రగామి సంస్థ అయిన భారత్ పే, ఈ రోజు 2023 ఆర్థిక సంవత్సరానికి తన ఆర్థిక పనితీరును ప్రకటించింది, ఇది కీలక వ్యాపార విభాగాలలో గణనీయమైన వృద్ధిని మరియు వ్యూహాత్మక పురోగతిని ప్రదర్శించింది. ఈ ఫిన్‌టెక్ సంస్థ 2023 ఆర్థిక సంవత్సరంలో తన కార్యకలాపాల ద్వారా 182% ఆదాయ వృద్ధిని నమోదు చేసింది. ఇది 2022 ఆర్థిక సంవత్సరం లో రూ. 321 కోట్ల నుండి ఆర్థిక సంవత్సరం 2023లో రూ.904 కోట్లకు పెరిగింది. పన్నుకు ముందు నష్టాన్ని తగ్గించడంలో గణనీయమైన పురోగతి ప్రదర్శించింది. రూ. 5,594 కోట్ల నుండి రూ.886 కోట్లు కు ఇది చేరింది. అదనంగా, ఎబిట్డా నష్టం కూడా సుమారు రూ. 158 కోట్లు తగ్గింది, ఆర్థిక స్థిరత్వం వైపు దృష్టి సారించిన ప్రయత్నాలను ప్రదర్శిస్తుంది. ఈ ఫలితాలపై భారత్ పే, సిఎఫ్ఓ తాత్కాలిక సీఈఓ అయిన నలిన్ నేగి మాట్లాడుతూ "భారత్‌పేలో మరో సంవత్సరం అసాధారణమైన పనితీరును కనబరిచినట్లు చెప్పారు.

అనుమతులు లేకుండా కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ భవనం నిర్మాణం

ముడుపులు మత్తులో జోన్ 2 టౌన్ ప్లానింగ్ అధికారులు

విశాలాంధ్ర - పీఎంపాలేం : అనధికార నిర్మాణాల నియ ంత్రణ లేకపోవడంతో జోన్ 2 మధురవాడ ప్రాంతంలో విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా, జీవీఎంసీ ఆదాయానికి గండి కొట్టేలా, జాతీయ రహదారిని అనుకొని కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం కు కనీసం ప్లాన్ లేకుండా నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు కన్నెత్తి చూడడం లేదు. జాతీయ రహదారి చంద్రంపాలెం సమీపంలో రాయల్ ఇన్ ఫీల్డ్ షోరూం పక్కనే భారీ కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతుంది. భారీగా ముడుపులు దండుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, సచివాలయ సిబ్బంది కుమ్మక్కై భవన నిర్మాణదారుడికి అండదండలు అందిస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వ్యక్తమ వుతున్నాయి. ఈ జోన్ లో విచ్చలవిడిగా అడుగడుగున అనాధికార నిర్మాణాలే కొనసాగుతున్నాయి. జీవీఎంసీ కమిషనర్, చీఫ్ సిటీ ప్లానర్ క్షేత్రస్థాయిలో జోనంతట పర్యటించక పోవడమే అధికారులకు వరంగా మారింది. నగరానికి దూరంగా మధురవాడ ప్రాంతం ఉండడంతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయరు అన్న ధీమాతో అపార్ట్మెంట్లపై సైతం అనధికార అంతస్తు నిర్మాణం కొనసాగుతున్నాయి.

జిందాల్ ఒప్పందాన్ని బయట పెట్టాలి

విశాలాంధ్ర - విశాఖ : విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, ప్రైవేటీ కరణ ప్రతిపాదన విరమించాలని డిమాండ్ చేస్తూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్ష శిబిరం శుక్రవారం నాటికి 1003 వ రోజుకు చేరుకుంది. దీక్షా శిబిరంలో హెచ్ పిసిఎల్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ (ఏఐటీయూసీ) కార్మికులు కూర్చున్నారు. దీక్షా శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె. లలిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేసే ప్రయత్నంలో రహస్యంగా జిందాల్ తో ఒప్పందాలు చేసు కుంటున్నారని, దీన్ని వెంటనే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. లక్షల కోట్ల రూపాయల ఆస్తులను ఉన్న స్టీల్ ప్లాంట్ ని కారు చౌకగా ప్రైవేటు వ్యక్తికి అమ్మాలని చూడడం దేశద్రోహ చర్య తప్ప మరొకటి కాదని విమర్శించారు. పార్లమెంట్లో ప్రభుత్వ రంగంలోనే స్టీల్ ప్లాంట్ కొనసాగుతుందని ప్రకటన వెంటనే చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి జి.ఎస్.జె. అచ్యుతరావు , జిల్లా అధ్యక్షులు ఎం. మన్మధరావు, ఉపాధ్యక్షులు కసిరెడ్డి సత్యనారాయణ , కాంట్రాక్ట్ యూనియన్ నాయకులు కె. అచ్యుతరావు, డి. తిరుపతి సిహెచ్.సత్యనారాయణ, ఏ.అజయ్ తో పాటు పలువురు దీక్షలో పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలకు ఓటు బ్యాంకుగా బీసీలు

జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చందు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ఇటు రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలకు ,అటు జాతీయ పార్టీలు బిసిలను కేవలం ఓటు బ్యాంకు గా చూస్తున్నారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంద్రేగుల చందు ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ . ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దేశ వ్యాప్తంగా కులగణ న చేపడతామని రాహుల్ గాంధీ ప్రకటించడం చూస్తే ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ ప్రకటన చేసినట్లు ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. నిజంగా కూటమి కి చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్ లో జరగబోయే బడ్జెట్ సమావేశాల్లో తమ నాయకుడు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య కి మద్దతు తెలిపి కేంద్రం పై పోరాడాలని కోరారు. అప్పుడే కూటమి పై నమ్మకం కలుగుతుందని చందు స్పష్టం చేశారు.

రాజకీయ పార్టీలకు ఓటు బ్యాంకుగా బీసీలు

జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చందు

విశాలాంధ్ర - మునగపాక : ఇటు రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలకు ,అటు జాతీయ పార్టీలు బిసిలను కేవలం ఓటు బ్యాంకు గా చూస్తున్నారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంద్రేగుల చందు ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దేశ వ్యాప్తంగా కులగణ న చేపడతామని రాహుల్ గాంధీ ప్రకటించడం చూస్తే ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ ప్రకటన చేసినట్లు ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. నిజంగా కూటమికి చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్ లో జరగబోయే బడ్జెట్ సమావేశాల్లో తమ నాయకుడు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య కి మద్దతు తెలిపి కేంద్రం పై పోరాడాలని కోరారు. అప్పుడే కూటమి పై నమ్మకం కలుగుతుందని చందు స్పష్టం చేశారు.

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో ప్రజా ప్రతి నిధులు

విశాలాంధ్ర - ఎటపాక : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలలో భాగంగా క్రికెట్ ను శనివారం పురుషోత్తపట్నం గ్రామపంచాయతీలోని సెయింట్ ఆన్స్ స్కూల్ క్రీడా మైదానంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి టాస్ వేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా గుండాల ఎంపిటిసి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో ఉండే యువకులలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేటందుకు ఈ క్రీడల దోహదపడతాయని తెలిపారు. సచివాలయ, మండల స్థాయి, నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, ఈ ఐదు స్థాయిలలో ఈ క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు. యువతలో క్రీడలను ప్రోత్సహించే విధంగా 9 సంస్థలతో ఒప్పందాలు చేసుకుందని, ఈ సంస్థల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా టాలెంట్ చర్చ్ నిర్వహించనున్నారు. దీనివలన పలు లీగ్ లలో ఏపీ క్రీడాకారులకు ఎక్కువ అవకాశాలు దక్కుతాయని తెలిపారు.

తప్పుడు ప్రచారాలు మానండి.. పార్టీ విజయానికై పని చేయండి

పార్టీ శ్రేణులకు జడ్పీటిసి సభ్యులు బాలయ్య పిలుపు

విశాలాంధ్ర - చింతపల్లి : పార్టీ కోసం పనిచేసే వారు టిక్కెట్ల కోసం ఆశించడం తప్పులేదు. పార్టీ కోసం పని చేయకుండా పైరవీలు చేసి టిక్కెట్లు ఆశించడం మంచి సంస్కృతి కాదని జెడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానాన్ని ఇబ్బంది పెట్టాలనే దుష్ట బుద్ధితోనే పలువురు పైరవీలు చేస్తున్నారని, పనిచేసే వారు ఎవరో, పైరవీలు చేసే వారు ఎవరో ఇప్పటికే అధిష్టానం వద్ద సర్వేలు ఉన్నాయన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. అధిష్టానం అంత ఆషామాషీగా టిక్కెట్లు కేటాయించదన్నారు. పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తే అధిష్టానమే గుర్తించి అవకాశాలు కల్పిస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరికి పోటీ చేయాలనే ఆశ ఉండడం సహజమని, అంత మాత్రం చేత అవకాశం లేని వారు కూడా తమకే టికెట్లు కేటాయిస్తున్నారని తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు. ఎవరికి టికెట్లు కేటాయించినా రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం రావాలని, మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికార పగ్గాలు అందుకోవాలనే ఆలోచనతో శ్రేణులంతా సమిష్టిగా కృషి చేయాలని ఎవరికి టిక్కెట్లు కేటాయించినా వైకాపా విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

దళితుల సమస్యలు సత్వరమే పరిష్కారానికి కృషి చేయాలి

విశాలాంధ్ర - దేవరాపల్లి : దళితుల సమస్యలు సత్వరమే పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు అన్నారు. స్థానిక అంబేద్కర్ కాలనీలో శనివారం మధ్యాహ్నం పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. తాసిల్దార్ లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎస్సీ ఎస్టీ చట్టాలు, పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం తహసిల్దార్ లక్ష్మి దళితుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సమగ్ర భూ సర్వే లో భాగంగా అర్హులైన దళితులందరికీ సాగు హక్కు పట్టాలను మంజూరు చేస్తామన్నారు. భూ సర్వే కు ప్రతి ఒక్కరూ సహకరించి అడిగిన వివరాలు అధికారులకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు కె.వి రమణ, కాటపల్లి అప్పారావు, స్థానిక సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ , ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, సోషల్ వెల్ఫేర్ ప్రతినిధి డి.రమేష్ పాల్గొన్నారు.

క్రీడలతో మంచి గుర్తింపు : కోచ్ చంద్రశేఖర్‌రావు

విశాలాంధ్ర - నక్కపల్లి : ముంబయి చెందిన వెస్టన్ రైల్వేటీమ్ ఉమెన్స్ హాకీ కోచ్ చంద్రశేఖర్ రావు నక్కపల్లి హాకీ క్రీడాప్రాంగణంను సందర్శించి క్రీడాకారులును అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనకు క్రీడాకారులు తల్లిదండ్రులు ఘనస్వాగతం పలికారు. అనంతరం క్రీడాకారులును పరిచయం చేశారు. అనంతరం క్రీడాకారులుకు ట్రాగ్ సూట్స్ మరియు నేషనల్ కు ఎంపిక అయిన క్రీడాకారులు కు ప్రైజ్ మని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నక్కపల్లి క్రీడాకారులు దేశంలో అన్ని ప్రాంతాల్లో స్పోట్స్ హాస్టల్ లో వున్నారు అని వారు భవిష్యత్తు మంచి ఉద్యోగ నియామకాలు పొందుతారు అని అన్నారు.. ఎక్కడ లేని విదంగా తల్లిదండ్రులు ప్రోత్సహం చాలా గొప్పది అని అన్నారు. రాబోయే రోజుల్లో క్రీడాకారులుకు మరింతగా అన్నివిధాలా సహకారం అందిస్తాను అని అన్నారు. క్రీడలతో మంచి గుర్తింపు వస్తుదని అన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ కుటుంబంను. ఫౌండర్ సూరిబాబు. అధ్యక్షులు చిన్న అప్పారావు.కోచ్ రాంబాబు. గాజులరామచంద్ర రావు. కొల్నాటి నానాజీ. తల్లిదండ్రులు గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.

సమ్మెను ఉధృతం చేసిన అంగన్వాడీలు

విశాలాంధ్ర - పరవాడ : తమ సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన సమ్మె రోజు రోజుకీ ఉధృతమవుతోంది. 19 రోజలుగా కొనసాగుతున్న సమ్మెలో కార్యకర్తలంతా వివిధ రూపాల్లో నిరసనలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. దీనిలో భాగంగా శనివారం మండలంలోని పలు సచివాలయాల వద్ద అంగన్వాడీలు నిరసనలు చేపట్టారు. పరవాడ, వాడచీపురుపల్లి, ఈభోనంగి, కలపాక, లంకెలపాలెం, పెదముషిడివాడ, మంత్రిపాలెం, మర్రిపాలెం, భరణికం, దేశపాత్రునిపాలెం తదితర గ్రామాల సచివాలయాల వద్ద ఆంధోళనలు నిర్వహించి సచివాలయ సిబ్బందికి వినతి పత్రాలు అందజేసారు. సాలాపువానిపాలెంలో మాత్రం 12 గంటలైనా సచివాలయం గేట్లు తెరుచుకోకపోవడంతో అంగన్వాడీలు వినతి పత్రాన్ని గోడకు అంటించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు సీహెచ్ దేవి, ఎస్ పార్వతి, రామలక్ష్మి, రమణమ్మ, వెంకటలక్ష్మి, ఈశ్వరమ్మ, కృష్ణవేణి, నీలిమ, ప్రభ, దేవి, రమణి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వి.టి హై స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : తాము చదువుకున్న పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేరుకున్నారు. తమ చిన్ననాటి రోజులను గుర్తు చేసు కున్నారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యా యులకు పాదాభివందనాలు చేసారు. చిన్న పిల్లలుగా మారిపోయి తమ బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ, స్నేహితులతో సందడి చేశారు. సీతంపేట లోని వి.టి హై స్కూల్ దీనికి వేదికయ్యింది. పాఠశాల 77వ వార్షికోత్సవాన్ని శనివారం సాయంత్రం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పి.ఎన్‌రావుని పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించి ఆశీస్సులు అందుకున్నారు. ప్రత్యేక అతిథి ది హిందు పత్రిక బ్యూరో చీఫ్ సుమిత్ భట్ట మాట్లాడుతూ ప్రతి వ్యక్తి అభివృద్ధికి తల్లి, గురువు ఎంతో ప్రధానమని విద్యాబుద్ధులు నేర్పి మంచి జీవితానికి బాటలు వేసిన పాఠశాలను అధ్యాపకులను మరువరాదని చెప్పారు. ప్రత్యేక అతిథి ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ టి. భవాని ప్రసాద్ మాట్లాడుతూ వి.టి స్కూల్ ప్రస్థానాన్ని సమాజ సేవగా తాను భావిస్తానని చెప్పారు. పాఠశాల ప్రిన్సిపాల్ పి.ఎస్ రావు, కరస్పాండెంట్ రమణ రావు మాట్లాడుతూ దశాబ్దాలుగా విద్యారంగంలో పోటీ తత్వం పెరిగి ఎన్నో పాఠశాలలు వచ్చినప్పటికీ అత్యున్నత ప్రమాణాలతో, విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ వి.టి హైస్కూల్ తన ప్రస్థానాన్ని విజయవంతంగా కొనసాగిస్తోందని చెప్పారు. అనంతరం పాఠశాలలో చదువుకుని అత్యున్నత స్థానంలో స్థిరపడిన పూర్వ విద్యార్థులను ఈ సందర్భంగా పాఠశాల తరఫున సత్కరించారు. అనంతరం పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.

బలరామ్‌కు ఘన సత్కారం

విశాలాంధ్ర - మల్కాపురం : షిప్ యార్డ్ లో విధులు నిర్వహించి శనివారం పదవి విరమణ పొందిన బలరాం అనే కార్మికుడు నీ హిందుస్థాన్ షిప్యార్డ్ యాదవ్ ఎంప్లాయిస్ సంఘం శనివారం ఘనంగా సత్కరించారు. సమస్త ఆవరణలో ఓబీసీ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో సంగం ప్రతినిధులు మురళీధర్ జోగా రాజు చొప్ప చిరంజీవి వి సింహాచలం ఏ దూర శ్రీనివాసరావు నీలాది వంశీ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో జగన్ రెడ్డి రాజకీయం : బుద్ధ నాగజగదీష్

విశాలాంధ్ర బ్యూరో- అనకాపల్లి : 4 సంవత్సరాల 6 మాసాలగా వైసీపీ ప్రభుత్వం ఆంధ్ర ప్రజలతో అన్ని రకాలుగా ఆడుతుందని ఇప్పుడు కొత్తగా ఆడుదాం ఆంధ్ర కొత్త రకం ఎన్నికల వ్యూహం కు దిగిందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన మండల సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వంపై ఘాటుగా విమర్శలు చేసారు. పార్లమెంట్ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో నాగ జగదీష్ మాట్లాడుతూ. జగన్ రెడ్డి ప్రభుత్వం ఖర్చుతో పెడుతున్న కార్యక్రమాలు గడపగడపకు ప్రజల ముందుకు, జగనన్నకి చెబుదాం, బస్సుయాత్ర నేను ఉన్నాను అంటూ ఆడదాం ఆంధ్ర అన్ని ప్రోగ్రాలు అట్టర్ ఫ్లాప్ అయిందని, క్రీడాకారులు లేక జగన్ ను రోజా కలిసి ఆడుకున్నారని, ఆటగాళ్లు లేరు, మైదానాలు లేక పంట పొలాలలో నెట్టలు కట్టిన ఆటగాళ్ల లేక ఆడుదాం ఆంధ్ర ముగిసిపోయిందని

నాగ జగదీష్ ఎద్దేవా చేశారు. ఇప్పుడు సంక్రాంతి రానున్న సందర్భంగా క్యాసినోలు, పేకాట క్లబ్బులు, కోడి పందాలు, బెట్టింగులకు ఇచ్చిన ప్రోత్సాహం వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆరోగ్యం వంతమైన క్రీడలను ఇచ్చి ఉంటే రాష్ట్రం నుంచి జాతీయ స్థాయిలో క్రీడాకారులు వచ్చి ఉండే వారని, అసలు ప్రభుత్వం విద్యార్థులు, యువతలో క్రీడాస్ఫూర్తిని నింపిందా? నాలుగున్నర సంవత్సరాలు పట్టించు కోకుండా ఇప్పుడు ఈ కార్యక్రమంలో జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు తయారవుతారు అంటూ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించిన రీతిలో ఉన్న చందంగా ఉందని నాగ జగదీశ్ వ్యాఖ్యానించారు. 2019 ఎన్నికలకు ముందు యువతకు ఇచ్చిన హామీలు విశాఖపట్నంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ పెడతామని చెప్పి ఇప్పుడు దాని మూసే లేదని యువతను మరల మోసం చేయడానికి ఆడుదాం ఆంధ్ర క్రికెట్ కిట్లు ఇచ్చి యువతను ఆకర్షించడానికి ఈ ఆటల కోసం 100 కోట్లు ఆడుదాం ఆంధ్ర పేరుతో దోపిడీ చేయడానికి జగన్ రెడ్డి ఎత్తులు వేశారని నాగ జగదీష్ మండిపడ్డారు. ఎన్నికలలో లబ్ధి పొందడానికి ఎన్ని రకాలుగా ప్రజలను మోసం చెయ్యాలో జగన్ కి స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఓటర్లను పోటీ చేసే వారిని నామినేషన్లు వెయ్యకుండా దొంగ ఓట్లతో గెలిచినట్లుగా రానున్న శాసన సభ, ఎన్నికల్లో కూడా అటువంటి ఎత్తులు వేస్తున్నారని, జగన్ రెడ్డి ఎన్ని రకాలు కుట్రలు కుతంత్రాలు ఎత్తులు వేసిన ప్రజలు జగన్ రెడ్డికి చుక్కలు చూపిస్తారని ఇంటికి సాగనంపుతారని నాకు జగదీష్ జోస్యం చెప్పారు. విలేకరుల సమావేశంలో శివన్నా రాయణ, కోట్ని రామకృష్ణ దనాల విష్ణు చౌదరి, మారిశెట్టి శంకర్రావు కుప్పిలి జగన్, బుద్ధ భువనేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రాలో బిజెపి అనూహ్య విజయం సాధిస్తుంది

విశాలాంధ్ర - పెందుర్తి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో భారతీయ జనతా పార్టీ అనూహ్య విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రామునాయుడు స్పష్టం చేశారు. శనివారం సబ్బవరం బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన కేంద్ర సంక్షేమ పథకాలు మూడోసారి బిజెపిని కేంద్రంలో అధికారంలోకి తీసుకు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా చేతివృత్తుల మీద ఆధారపడి జీవిస్తున్న నిరుపేదల కోసం 'విశ్వకర్మ యోజన' అనే పథకాన్ని కేంద్రం ప్రవేశ పెట్టిందన్నారు. చేతివృత్తిదారులైన కమ్మరి , కుమ్మరి, కంసాలి, మేదరి, నాయి బ్రాహ్మణ తదితర చేతివృత్తుల వారికి చేయూతను అందించేందుకు ఈ విశ్వకర్మ యోజన పథకం ఎంతో దోహద పడుతుందన్నారు. ఈ సమావేశంలో బిజెపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపూడి పరమేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టాభి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు వనం సత్యనారాయణ, ముత్యాల. అప్పారావు, నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ కన్వీనర్ రెడ్డి. రామా నాయుడు, మండలాధ్యక్షుడు నరసింగ రావు, జిల్లా బిజెపి కిసాన్ మో ర్చా అధ్యక్షులు, కంచి పాటి వెంకట సన్యాసిరావు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు విరోతి వెంకటలక్ష్మి, జిల్లా కార్యదర్శి బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

పీవీటీజీ గ్రామాలకు సౌకర్యాల కల్పనకు వివరాల సేకరణ

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జన్మన్ కార్యక్రమం ద్వారా మండ లంలోని పీవీటీజీల గ్రామాల్లో సదుపాయల కల్పనకై వివరాలను సేకరించు నున్నామని ఎంపీడీవో ఉషారాణి ప్రకటనలో శనివారం తెలిపారు. మండల వ్యాప్తంగా 71పీవీటీజీ గ్రామాలున్నాయని చెప్పారు. ఆయా గ్రామాల్లో మౌలిక సదుపాయల కల్పనతోపాటు అర్హులైన పీవీటీజీలకు నూతన గృహాల మంజూరు, ఆధార్కార్డులు, జన్ధన్ బ్యాంకు ఖాతాలు, ఆయుస్మాన్ భారత్ కార్డులతో పాటు క్రెడిట్ కార్డులు అందించేందుకు వీలుగా వివరాలను సేకరిస్తామన్నారు. వచ్చే ఏడాది జనవరి 4వరకు వెల్ఫేర్ అసిస్టెంట్లు, విఆర్వోలు, వాలంటీర్లతో వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేది కను అందిస్తామని ఆమె తెలిపారు. తహసీల్దార్ నాగమ్మ, గృహ నిర్మాణశాఖ ఏఈ కృష్ణారావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

విశాలాంధ్ర- దుంబ్రిగుడ : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యహరిస్తోందని టీఎన్టీయూసీ అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి స్వామి అన్నారు. దుంబ్రిగు డలో సమస్యల పరిష్కారానికి అంగన్వాడీ కార్యకర్తలు చేపడుతున్న సమ్మెలో ఆయన పాల్గొని సంఘీభావాన్ని శనివారం ప్రకటించారు. అంగన్వాడీ కార్యకర్తలు చెవిలో పూలు పెట్టుకుని నిర సన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకుండా వారిని అవమానిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీలతో పాటు ఎస్ఎస్ఏ ఉద్యోగులు, విద్యాశాఖలో సీఆర్పీలు, ఆశా కార్యకర్తలు ఆందోళనలు బాటను పట్టిన ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదన్నారు. కార్మికులు, ఉద్యోగులు ఆందోళనకు టీఎన్టీయూసీ పూర్తిగా మద్దతు ఉంటుదని ఆయన పిలుపునిచ్చారు. అంగన్వాడీ కార్యకర్తల మండల అధ్యక్షురాలు కొండమ్మ, కార్యదర్శులు సత్యావతి, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

క్రిమినల్ సిఎం పరిపాలన ఎలా ఉంటుందో ఏపీ ఉదాహరణ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : సొంత నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసుకోలేని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌ని సర్వనాశనం చేశారని.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆరోపించారు. శనివారం సాయంత్రం.. తూర్పుగోదావరి జిల్లా దేవర పల్లిలో మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సమక్షంలో "వేటగాడు" ఆడియో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బి.వి.రామ్ మాటా డుతూ.. తను ఇటీవల వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సొంత నియోజకవర్గం పులివెందులలో పర్యటించినప్పుడు అక్కడ పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయన్నారు. రోడ్డు కూడా సక్రమంగా లేకపోవడంతో వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరోవైపు విశాఖను రాజధానిగా చేస్తానని చెబుతూ ఉత్తరాంధ్రను దోచుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని ఈ నేపథ్యంలోని వైయస్ జగన్ పరిపాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బంది లన్నీ కళ్ళకు కట్టేలా "వేటగాడు" ఆడియో సిడిని రూపొందించామన్నారు. ఈ ఆడియో సిడిని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు నాడు చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరణ చేసినట్లు బి.వి.రామ్ తెలిపారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో వైసిపి పూర్తిగా ఖాళీ అవబోతోందని.. ఒక క్రిమినల్ ముఖ్యమంత్రి పరిపాలన సాగిస్తే ఎలా ఉంటుందో ఆంధ్రప్రదేశ్ ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్రంలో మద్య నిషేధం అమలు చేస్తామని చెప్పి మాట తప్పిన వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలలో ప్రజలను ఏ విధంగా ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. ఒకవైపు అంగన్వాడీ కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు అనేక రోజులుగా ఆందోళన కొనసాగి స్తున్నప్పటికీ.. వైయస్ జగన్ ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదన్నారు. అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతుంటే దున్నపోతు పైన వాన పడిన చందంగా వైయస్ జగన్ సర్కారు వ్యవహరిస్తోందన్నారు. అనంతరం ముప్పిడి వెంకటేశ్వరరావు.. వైయస్ జగన్ ప్రభుత్వ వైఖరిని ఎండగడుతున్న తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ను ఘనంగా సత్కరించారు. ప్రతి ఒక్కరూ రామ్ స్ఫూర్తితో అన్యాయం, అరాచకాలను ఎదిరించాలన్నారు. విలేకరులు సమావేశంలో కొలుకులూరి రవి కుమార్, బొల్లిన శ్రీధర్ పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - చింతపల్లి : తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాబు షూటిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సది వినియోగం చేసుకోవాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణ చంద్రరావు అన్నారు. ఆ పార్టీ అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణంతో కలిసి మండలం లోని దోమలగొంది 134 బూత్ లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాబోవు 2024 సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం ప్రభుత్వం రావడం ఖాయం అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పరిస్థితులు తెలిసిన ముఖ్యమంత్రిగా 14 ఏళ్ల అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలతో బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని రూపొందించారు అన్నారు. ఈ పథకం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగు తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ భవిష్యత్తు గ్యారెంటీ కార్డు ని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 134 బూత్ కన్వీనర్ ఆరుగుల అనిల్ కుమార్, 135 బూత్ కన్వీనర్ ముప్పల పెద్ద, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాటోగ్రఫీ చట్టం ఉల్లంఘనలు

సెన్సార్ బోర్డ్ పూర్వ సభ్యులు నరవ ప్రకాశ రావు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : నగరంలో సినిమాటోగ్రఫీ చట్టం ఉల్లంఘనలు యదెచ్ఛగా జరుగుతున్నాయని సెన్సార్ బోర్డ్ పూర్వ సభ్యులు నరవ ప్రకాశ రావు జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. 1952 సెక్షన్ 4నుంచి 7.12.13.ప్రకారం ఏ సర్టిఫికేట్ పెద్దలకు మాత్రమే పొందిన చిత్రాలు 18ఏళ్ల లోపు వయసు కలిగిన వారిని అనుమతించ కూడదని, తదనుగుణంగా హాల్లో అందరికీ కనబడేలా ప్రదర్శించాలన్నారు. ఏ సర్ఫిటిఫికెట్ చిత్రాలు ఇటీవల కాలంలో ఎక్కువ.గా విడుదల అవుతున్నా యన్నారు. ఏ సర్బుటిఫికెట్ ను దాచే ప్రయ త్నాలు సినీ నిర్మాతలు డిస్ట్రిబ్యూటర్లు చేస్తున్నారని ఆరోపించారు. జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ మాట్లాడుతూ తగిన చర్యలు తీసు కుంటామన్నారు.జేసి ని కలిసిన వారిలో మానవ హక్కుల కార్యకర్త డాక్టర్ గ్యానేశ్వర బాబ్జీ కూడా ఉన్నారు

అంగాన్వాడీలకు జనసేన మద్దతు

విశాలాంధ్ర - జిమాడుగుల : మండల కేంద్రంలో అంగన్వాడీలు నిర్వ హిస్తున్న ధర్నాలో పాల్గొని మద్దతు మద్దతు పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ జనసేన నాయకుడు గంగులోయ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం, మిమ్మల్ని మోసం చేసిందని జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు , అనంతరం తన వంతు సాయంగా అంగన్వాడీలకు ఖర్చులు నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు పద్మ మండల నాయకులు ప్రశాంత్ రాజన్ రమేష్ పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు హాజరైన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు

విశాలాంధ్ర - జీకేవీధి : జీకేవీధి మండలం పెదవలస పంచాయితీ వైస్ ఎంపీపీ సప్పగెడ్డ ఆనంద్ ఆధ్వర్యంలో శనివారం క్రిస్మస్ పండుగను నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వ రరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు క్రిస్మస్ శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి లోత దేమ ుడు, సర్పంచ్ పాంగి వంశీకృష్ణ, మండల కన్వీనర్ కృష్ణమూర్తి, నాయ కులు కంకి పాటి సర్వన్న పడాల్, యం.రామారావు, గిరి ప్రసాద్, వార్డు సభ్యులు వంతల ఆనంద్, డి.రాంబాబు, గుంటా త్రినాథ్, శ్రీరామ్ పాల్గొన్నారు.

పేద విద్యార్థులు ప్రపంచ స్థాయి విద్యార్థులతో పోటీపడాలి

విశాలాంధ్ర - రావికమతం : ప్రస్తుత పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థికంగా భారం పడు తున్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో చెబుతున్న నిరుపేద విద్యార్థులు భవిష్యత్తు కోసం ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నామని ఎంపీపీ పైలా రాజు తెలిపారు మండల కేంద్రం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎనిమిదవ తరగతి విద్యార్థులకు శనివారం ఆయన ట్యాబ్‌లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు ఆర్థికంగా ఎదగడం చదువు వలెనే సమకూరుతుందన్నారు . సంపన్నులకే పరిమితమైన డిజిటల్ విద్యను పేద విద్యార్థులకు అందించేందుకు ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యా ర్థులకుట్యాబ్ లు ఇస్తున్నామన్నారు. దీనిలో విద్యార్థులకు ఉపయోగపడే బైజూస్ సంస్థ రూపొందించిన విద్యార్థులకు ఉపయోగపడే పాఠాలు మాత్రమే ఉంటాయన్నారు. వచ్చ పత్రికలు గోల చేస్తున్నట్టు ఇతర సమాచారం ఈ ట్యాబ్ లలో ఉండవని విద్యార్థుల తలి దండ్రులు ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు. ఒక ట్యాబుకు ప్రభుత్వం 33 వేల రూపాయలు ఖర్చు చేస్తున్నందున ప్రతి విద్యార్థి దీనిని సద్వినియోపరుచుకొని కార్పొరేట్ స్థాయి పాఠశాల విద్యార్థులతో పోటీపడాలని ఆకాంక్షించారు ఎంఈఓ బ్రహ్మాజీ మాట్లాడుతూ రావికమతం మండలానికి 600 ట్యాబులు అవసరం కాగా . మొదట విడుదల 3 మాత్రమే వచ్చాయని వీటిని ఐదు హైస్కూల్ లకు చెందిన 8వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశామన్నారు ఇంకను రావికమతం గర్ల్స్ హై స్కూల్, మరుపాక మోడల్ స్కూల్, మేడివాడ హై స్కూల్ జెడ్ కొత్తపట్నం హై స్కూల్ కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఇంకను ట్యాబులు రావాల్సి ఉందని తెలిపారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముక్కా మహాలక్ష్మి నాయుడు కంచిపాటి జగన్నాథరావు, రావికమతం జిల్లా పరిషత్ హై స్కూల్ చైర్మన్ కొసిరెడ్డి ప్రసాద్, మాజీ జెడ్పిటీసి ఆసరి వాసు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

బొలెరో.. ద్విచక్ర వాహనం డీ..

విశాలాంధ్ర - చింతపల్లి : ఏరియా ఆసుపత్రిలో ప్రథమ చికిత్స. మెరుగైన వైద్య సేవల నిమిత్తం నర్సీపట్నం తరలింపు. విశాలాంధ్ర - చింతపల్లి : బొలెరో, ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న భార్యాభర్తలు ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రాథమి కంగా అందిన సమాచారం ప్రకారం జీకే వీధి మండలం జడ ుమూరు గ్రామానికి చెందిన భార్యాభర్తలు సడ్డ బాలన్న, పార్వతమ్మ లు చింతపల్లి నుంచి వాళ్ల సొంతూరైన జడుమూరుకి టీవీఎస్ ద్విచక్ర వాహనపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం బలంగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న బాలన్న, పార్వతమ్మలు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో బాలరాజుకు కుడి కాలు, పార్వతమ్మకు కుడి చెయ్యి విరిగడంతో చూపరులు క్షతగాత్రులకు సపర్యలు చేసి 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో వారిని హుటాహుటిన చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. స్థానిక వైద్యాధికారి గౌతమ్ వారికి ప్రథమ చికిత్సను అందించి మెరుగైన వైద్య సేవల నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

సామాజిక సాధికారక యాత్రకు విశేష స్పందన

విశాలాంధ్ర, నర్సీపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందాయని ముఖ్యంగా బీసీ సామాజిక వర్గానికి గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి తోడ్పాటు అందించారని ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ కొనియాడారు. నర్సీపట్నంలో బీసీ సామాజిక యాత్రలో బస్సు యాత్ర భారీ బైక్ ర్యాలీతో నర్సీపట్నం చేరుకుంది. అనంతరం బస్సు యాత్రను ఉత్తరాంధ్ర వైసిపి కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జరిగిన భారీ బహిరంగ సభలో అశేష జనవాహినిని ఉద్దేశించి ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ గత టిడిపి అరాచక పాలనపై విసుగెత్తిన ప్రజలు సీఎం జగన్మోహన్ రెడ్డికి బ్రహ్మరథం పట్టారన్నారు. ముఖ్యమంత్రి అయ్యాక జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు చేరాయన్నారు. ఇచ్చిన మాట కోసం మడమ తిప్పకుండా ఎన్ని కష్టాలు ఎదురైనా బీసీ సామాజిక వర్గం తో పాటు ఇతర సామాజిక వర్గాల అభివృద్ధికి సీఎం కృషి చేశారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి మాజీ మంత్రి అయ్యన్న

పాత్రుడుకి చెమటలు పడుతున్నాయని ఎద్దేవా చేశారు. తమ పార్టీ నాయకులను తిడితే ఊరుకునేది లేదని తాము కూడా తిట్టడానికి సిద్ధంగా ఉంటామని హెచ్చరించారు. రాజకీయ రంగంలో చంద్రబాబునాయుడు, అయ్యన్న పాత్రుడు లాంటి దుష్టులు ఉండరని వివ ర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం హయాంలో తప్పుడు వాగ్దానాలతో ప్రజల్ని మోసం చేశారని పేర్కొన్నారు. పాదయాత్ర సమయంలో సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజల కష్టాలను స్వయంగా పరిశీలించి స్వయంగా పరిశీలించి మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు ఇలా అన్ని రంగాల ప్రజలందరికీ న్యాయం చేశారని పేర్కొన్నారు. దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాలు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో నర్సీపట్నం నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ ని పిలిపించి గెలిపించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వల్ల రాష్ట్రం సస్యశ్యామలమైందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ పార్టీని గెలిపించే విధంగా ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తరువాత చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తదితరులు మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ నటించిన జగన్ కోసం ఒక సైన్యం పాటను ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ వైవి. సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, నవరత్నాల కోఆర్డినేటర్ నారాయణమూర్తి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసి పాత్రుడు, మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, నాలుగు మండలాల వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులకు నేను సైతం అంటూ

చీపురు పట్టిన నగర మేయర్ దంపతులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : రాష్ట్ర వ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో ఉండడంతో విశాఖ నగరంలో గత కొన్ని రోజులుగా పారిశుద్ధ్య నిర్వహణ పనులకు అంతరాయం కలుగు తున్నందున భావనతో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఆమె భర్త శ్రీనివాసరావు శనివారం రెండవ జోన్ లో గల ఆరిలోవ, పరిసర ప్రాంతాలలో స్వయంగా పారిశుద్ధ్య పనులను చేపట్టి పలువురికి స్ఫూర్తిని కలిగించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో పాల్గొన్న నగరంలో వ్యర్థాలు పేరుకు పోతున్నాయని, వాటిని తొలగించేందుకు ప్రభుత్వ పర్మినెంట్ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఆరిలోవ ప్రాంతంలో పలు ప్రాంతాలను శుభ్రం చేశామని ఆమె తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తారని, వారితో చర్చలు సఫలీకృతం అవుతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అందుకు పారిశుద్ధ్య కార్మికులు విధులకు హాజరై నగర పరిశుభ్రతకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ కార్మికులు సమ్మెలో ఉన్నందున నగర ప్రజలు జీవీఎంసీ చేస్తున్న ప్రయత్నానికి సహకరించి తమ వ్యర్థాలను జీవీఎంసీ ఏర్పాటు చేసిన డస్ట్ బిన్ లోనే వేయాలని, చెత్తను విచ్చలవిడిగా పడవేయరాదని విజ్ఞప్తి చేశారు. పర్మినెంట్ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఆరిలోవ ప్రాంతంలో పలు వార్డులను శనివారం శుభ్రం చేయడం జరిగిందని మేయర్ తెలిపారు. ఈ పరిశుభ్రత కార్యక్రమంలో 11వ వార్డు వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ గోలగాని శ్రీనివాసరావు, ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు, పలువురు స్వచ్ఛంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీదే విజయం అపోహలు నమ్మొద్దు... ఆందోళన చెందొద్దు

ఎంపీపీ అనూష దేవి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు పుష్పలత

విశాలాంధ్ర - చింతపల్లి : పార్టీ టికెట్ల కోసం పైరవీలు జరుగుతున్న సందర్భంలో అపోహలు నమ్మొద్దని, ఆందోళన చెందవద్దని పాడేరులో వైకాపా హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ఎంపీపీ కోరాబు అనుష దేవి, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత అన్నారు. ఎంపీటీసీ సభ్యులు దాసరి దార లక్ష్మి, లువ్వాబు మీనా కుమారి లతో కలిసి శనివారం ఆమె మాట్లాడుతూ 2024 లో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీల టిక్కెట్ల కోసం ఆశావహులు పైరవీలు చేయడం సహజమని, అంత మాత్రం చేత పార్టీ కోసం వని చేయని వారికి టిక్కెట్లు కేటాయించే సంస్కృతి వైకాపాలో లేదన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. పార్టీ బలోపేతానికి శ్రమించిన, రాజకీయం అంటే తెలియని ఎంతోమందికి నేడు వైకాపాలో సముచిత స్థానం కల్పించి అనేక పదవులు అప్పగించడం జరిగిందన్నారు. ఇటువంటి తరుణంలో గడచిన నాలుగున్నర ఏళ్లకు పైగా శాసన సభ్యురాలిగా, అల్లూరి జిల్లా అధ్యక్షురాలిగా వైకాపా బలోపేతానికి అహర్నిశలు శ్రమించిన కొట్ట గుల్లి భాగ్యలక్ష్మిని కాదని మరొకరికి ఈ సీటు కేటాయించే ప్రసక్తి లేదన్నారు. పాడేరు ఎమ్మెల్యే సీటు తమకే కేటాయిస్తారని కొంతమంది చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు.

పంపుడ్ స్టోరేజ్ పేరు చెప్పి పివిటిజీలను వేధించడం సరికాదు

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంతల సుబ్బారావు ఆరోపణ

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం సీలేరు ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న పంపుడు స్టోరేజ్ పనులు పేరు చెప్పి ఆ ప్రాంతంలో ఉన్న గిరిజన గ్రామాల అభివృద్ధిని అడ్డుకోవడం ఏపీ జెన్కో అధికారులకు సరైన పద్ధతి కాదని అల్లూరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంతల సుబ్బారావు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న పంపుడు స్టోరేజ్ నిర్మాణంలో నష్టపోయిన అందరిని ఆదుకోవాల్సింది పోయి నిర్మాణం జరగకముందే గ్రామాల అభివృద్ధిని అడ్డుకోవడం జెన్‌కో అధికారులకు సరైన పద్ధతి కాదన్నారు. ఇదే పద్ధతి కొనసాగితే మునుముందు జరిగే నిర్మాణ పనులు విషయంలో గిరిజలమందరం ఏకమై పంపుడు స్టోరేజ్ పనులు అడ్డుకోవలసి వస్తుందని హెచ్చరించారు. గతంలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ గ్రామసభలో ఉన్నత అధికారులు ఒక విధంగా చెప్పి ఇప్పుడు మరో విధంగా ప్రవర్తించడం సరికాదని ఆయనన్నారు. పంపుడు స్టోరేజ్ విషయంలో నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకొని అప్పుడు పనులు ప్రారంభించాలని ఆయనన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి మరలా ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన కోరారు

19వ రోజు కొనసాగిన అంగన్వాడీల నిరవధిక సమ్మె

విశాలాంధ్ర - జీకేవీధి : జీకేవీధిలో అంగన్వాడీల సమ్మె 19వ రోజు శనివారం కొనసాగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సీఐటీయూ) యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్. అప్పలనర్స, ల్.సత్యవతి మాట్లాడుతూ తమ న్యాయ పరమైన డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలన్నారు. సీఐటీయూ మండల కార్యదర్శి గదుతూరి సత్యనారాయణ మాట్లాడుతూ సీఎం జగన్ పాద యాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి సామరస్యంగా సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి.దయ, వెంకటి, జ్యోతి, యశోద, మేరి, జయ చిరంజీవి, బోడేశ్వరి భవాని అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ ప్రోగ్రెస్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : విశాఖ స్టీల్ ప్రోగ్రెస్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గ సమావేశం ఎల్ఎంఎం పార్క్‌లో శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో స్టీల్ ప్లాంట్ పై జరుగుతున్న పోరాట పరిస్థితి భవిష్యత్తులో యూనియన్‌గా అనుసరించవలసిన వైఖరి పై యూనియన్ ప్రతినిధులు చర్చించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ జిందాలతో జరిగిన ఒప్పందాన్ని రద్దు చేయాలని, ఉక్కు ఉద్యోగులకు నూతన వేతనాన్ని తక్షణమే అమలు చేయాలని, విశాఖ ఉక్కును సేయిల్ పరిశ్రమలో కలపాలని, ఉక్కు నిర్వాసితులకు తక్షణ ఉపాధి కల్పించాలని. యువ ఉద్యోగుల సమస్యలపై యూనియన్ కార్యవర్గం పనిచేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షులుగా ఏవిఎస్ ఎస్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా కాండ్రేకుల శ్రీనివాస్ నాయుడు, నిర్వహణ అధ్యక్షులుగా ఎంఎల్‌పి జి.కిషోర్ బాబు, కోశాధికారిగా జి ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులుగా కే సింహాచలం కార్యదర్శిగా డి.వెంకట అప్పారావు, సహాయ కార్యదర్శిగా రామ్మోహన్‌తో పాటు ఏడుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. యూనియన్ కార్యకర్తలు నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

10 లక్షలు విలువైన గంజాయి పెట్టవేత..ట్రాక్టర్, మోటార్ సైకిల్, స్వాధీనం

విశాలాంధ్ర - గంగవరం : ఒరిస్సా రాష్ట్ర ప్రాంతం నుండి అక్రమంగా రవాణాగుతున్న సుమారు పది లక్షల రూపాయలు విలువైన 320 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని ఐదుగురు వ్యక్తులను ఒక ట్రాక్టర్, మాట్లాడితే స్వాధీనం చేసుకున్నట్లు అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ వై రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 8:30 ప్రాంతంలో స్థానిక ఎస్సై వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు గంగవరం శివారు ప్రాంతంలో వెహికల్ చెకింగ్ చేస్తుండగా అనుమానంగా ఒక వ్యక్తి బైక్ పై (పైలెట్) అతనిని హ్యాపీ విచారించడం జరిగిందని ఆయన అన్నారు. ఒరిస్సా రాష్ట్రం గరిమెళ్ళ ప్రాంతం నుండి గుర్రాలపై గంజాయిని తీసుకువచ్చి అక్కడినుండి వాహనాలపై గంజాయి అక్రమంగా తరలిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కేసులో నర్సీపట్నం మండలం బొడ్డపల్లికి చెందిన గొల్లవిల్లి జి య్యాన్న(పైలెట్), జార?ండ్ రాష్ట్రానికి చెందిన జంషెడ్పూర్ వాసి (ట్రాక్టర్ డ్రైవర్)పెద్దింటి తిరుమలరావు, జి మాడుగుల మండలానికి చెందిన మండోదరి గణేష్ (మెకానిక్), ఈ మాడుగుల మండలం బడిమెల గ్రామానికి చెందిన దళాయి రాజు (డ్రైవింగ్ కోసం), జీకే వీధి మండలం బడిమెల గ్రామానికి చెందిన మురల్ల బాలరాజు లను అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. వీరి వద్ద నుండి ఒక మోటార్ సైకిల్, గంజాయి రవాణాకు వినియోగించిన ట్రాక్టర్, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వాస్తవంగా ఈ ప్రాంతంలో గంజాయి పంట సాగు లేదని ఒరిస్సా ప్రాంతం నుండి అక్రమంగా మైదాన ప్రాంతాలకు తరలించి ఎంతోమంది జీవితాలను నాశనం చేస్తున్న ఇటువంటి కార్యకలాపాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని కష్టపడి పనిచేసి బ్రతకాలని ఆయన యువతకు యువతకు సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐలు భుజంగరావు, రజాక్ పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - రాంబిల్లి : రాష్ట్ర ఎన్నికల కమిషన్ వారి ఆదేశాల మేరకు రాంబిల్లి మండల డిటి శేషు,మూలజంప విఆర్ఓ, మండల సిబ్బంది వారి ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్యాలయంలో శనివారం నాడు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ద్వారా ప్రజలు వేస్తున్న ఓటు దేనికి పడుతుంది అనే విధానాన్ని చూపించారు. ఎటువంటి లోపాలు లేకుండా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు పనిచేస్తున్నాయని మండల సిబ్బంది వివరించారు.